- ఎన్నికల ప్రధానాధికారికి జెడ్ క్యాటగిరీ భద్రత
- నా కుమారుడు ఓడిపోవాలి: ఏకే ఆంటోనీ
- వంధ్యత్వమున్న కుటుంబాలకు క్యాన్సర్ ముప్పు
- నెట్‌వర్క్ లేకపోయినా ఫోన్ కనిపెట్టొచ్చు
- పార్టీల ఎన్నికల ఖర్చులో 55శాతం బీజేపీదే!

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




దక్షిణాసియా 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా

**అవంతిక**

ప్రకటించిన హార్వర్డ్ యూనివర్సిటీ

తెలుగు నటికి అరుదైన గుర్తింపు

› 12


బుధవారం WEDNESDAY 10.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 286 ‖ వెల (Price) రూ.6.50

విదియ

బుధవారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-31. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం
వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: విదియ సాయంత్రం 5-32 వరకు. నక్షత్రం: భరణి రాత్రి 3-06 వరకు.
వర్జ్యం: పగలు 1-55 నుంచి పగలు 3-23 వరకు. రాహుకాలం: పగలు 12-17 నుంచి పగలు 1-50 వరకు.
దుర్ముహూర్తం: పగలు 11-52 నుంచి పగలు 12-42 వరకు. అమృతకాలం: రాత్రి 10-41 నుంచి రాత్రి 12-09 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# 13 నుంచి..
## కార్యరంగంలోకి కేసీఆర్

### ప్రచార కార్యాచరణ సిద్ధం చేసిన బీఆర్ఎస్
### ఒకటి రెండు రోజుల్లో వరంగల్ లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన

### కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలపైనే స్పెషల్ ఫోకస్

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 13వ తేదీ నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా ఆ రోజున చేవెళ్లలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన వ్యూహంతో పోలిస్తే ఈసారి భిన్నంగా ముందుకు వెళ్తున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. బస్సు యాత్రలు, బహిరంగ సభలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలిసింది. పార్టీ అధినేతతో పాటు కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని నిర్ణయించారు. ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్‌చేసేలా బస్సు యాత్ర చేస్తూనే అక్కడకక్కడా బహిరంగ సభల్లోనూ కేసీఆర్ ప్రసంగించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. కేటీఆర్, › 2వ పేజీలో



బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావుకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఎర్రవల్లిలోని ఆయన నివాసానికి మంగళవారం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పార్టీ శ్రేణులు పోటెత్తడంతో కేసీఆర్ స్వయంగా బయటకు వచ్చి వారికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్‌ను కలిసినవారిలో మాజీ మంత్రి హరీశ్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు తదితరులు ఉన్నారు.



సీనియర్ ఐపీఎస్
## రాజీవ్ రతన్ హఠాన్మరణం

- తీవ్రమైన గుండెపోటుతో కన్నుమూత
- మరో ఆరునెలల్లో ఉద్యోగ విరమణ
- సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ రవిగుప్తా, కేటీఆర్ సహా పలువురి సంతాపం
- నేడు మహాప్రస్థానంలో అంత్యక్రియలు

› 10

డ్రగ్స్ మాఫియా చేతుల్లో
## హైదరాబాదీ హత్య!

అమెరికాలో మరో భారత విద్యార్థి మృతి



- నెలరోజుల క్రితం అర్ఫత్ అపహరణ
- డబ్బులు డిమాండ్ చేస్తూ అగంతకుల ఫోన్
- క్లీవ్‌ల్యాండ్‌లో మృతదేహం లభ్యం


› 8

టోఫెల్ స్కాలర్‌షిప్
## 2.5 లక్షలు

ఇంగ్లండ్‌లో చదవాలనుకొనే వారికి అవకాశం › 8

## ఎప్‌సెట్‌కు భారీ క్రేజ్

రికార్డుస్థాయి దరఖాస్తులతో సెంటర్లు హౌస్‌ఫుల్ › 8






# వడ్లకు వాన ముప్పు!

- ధాన్యం కొనుగోళ్లపై సివిల్‌సప్లయ్ తాత్సారం
- 1న కొనుగోలు కేంద్రాల ప్రారంభ ప్రకటన
- 7,149 కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వెల్లడి
- 10 రోజులవుతున్నా ప్రారంభం కాని కొనుగోళ్లు
- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం
- అకాల వర్షాల హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన

### పదిరోజులైనా ధాన్యం కొంటలేరు!



*కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసి 10 రోజులు దాటింది. నేటికీ అధికారులు కొనుగోళ్లు ప్రారంభిస్తలేరు. సింగిల్‌విండో వాళ్లు కొనుగోలు కేంద్రం మొదలుపెట్టి వదిలేసింద్రు. రోజూ వడ్లను ఎండపోయడం, ఎదురుచూడటం.. ఇదే పని! కష్టపడి పండించిన రైతుకు వడ్లు అమ్ముకోవడం మరింత కష్టమైతున్నది. వానలు పడితే మా పరిస్థితి ఆగమే.*

**- బండి విజయ, రైతు, గుండాల, భువనగిరి జిల్లా**

హైదరాబాద్, ఏప్రిల్ 9(నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోళ్లలో పౌరసరఫరాల సంస్థ నిర్లక్ష్యం... రైతులకు శాపంగా మారుతున్నది. ఒకవైపు అకాల వర్షం ముప్పు పొంచి ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నా.. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు భారీగా ధాన్యం వస్తున్నది. అయినప్పటికీ కొనుగోళ్లు ప్రారంభించకుండా, ప్రారంభించిన చోట వేగం పెంచకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. దీంతో అకాల వర్షాలకు తమ ధాన్యం నీటి పాలవుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నెల 1న సూర్యాపేట జిల్లా అడ్డగూడురులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారు. పది రోజులు కావొస్తున్నా అక్కడ ధాన్యం కొనుగోళ్లు మాత్రం మొదలుపెట్టలేదు. దీంతో అధికారులను బతిమాలి కోపోద్రిక్తులైన › 3వ పేజీలో

## రాళ్లవాన బీభత్సం

- నిజామాబాద్ జిల్లాలో వడగండ్ల వాన.. ఏడు మండలాల్లో అకాల వర్షం
- చేతికొచ్చిన వరి నేలపాలు.. రాలిన మామిడి, దెబ్బతిన్న కూరగాయలు
- 1200 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా › 3



నిజామాబాద్ జిల్లాలో కురిసిన వడగండ్ల వానకు సాలూర మండలం మందర్నలో నేలరాలిన ధాన్యం

నాలుగు రోజులు
## వర్షాలు

- రాష్ట్రంలో ఓ మోస్తరు వానలు
- మరోవైపు ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వడగాడ్పులు
- వాతావరణ శాఖ హెచ్చరిక › 2

## ఈ ఏడాది మంచి వానలే!

› 12

- రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షాలు
- స్కైమెట్ వాతావరణ సంస్థ అంచనా



## మిత్తి కట్టలేక మృత్యు ఒడికి!

› 3

- అప్పులు తీర్చలేక అన్నదాత ఆత్మహత్య
- పెండ్లిరోజునాడే బలవన్మరణం
- పంటను కాపాడుకునేందుకు నాలుగు లక్షలు అప్పు చేసి బోరు తవ్వకం
- అయినా అంతంతమాత్రంగానే నీళ్లు
- అప్పుకు మిత్తీలు తోడవడంతో మనస్తాపం
- రోడ్డున పడ్డ రైతు కనకయ్య కుటుంబం
- రైతుబీమా లేదు.. ఆదుకునేవారే కరువు



నిందితురాలిని కాదు
## బాధితురాలిని!

- రెండున్నరేండ్లుగా నన్ను వేధిస్తున్నరు
- నాలుగుసార్లు విచారణకు హాజరయ్యాను
- ప్రశ్నలకు జవాబిచ్చిన.. ఫోన్లు అప్పగించిన
- అయినా ఏమీ దొరకనందుకే అరెస్టు చేశారు
- ఇంతవరకు ఒక్క ఆధారాన్నీ చూపలేదు
- రాజకీయంగా దెబ్బతీయాలన్నదే వారి కుట్ర
- దర్యాప్తుసంస్థల్ని మించి మీడియా విచారణ
- న్యాయమూర్తి ముందు కవిత వాదన
- లాయర్ ద్వారా బహిరంగ లేఖ విడుదల
- కవిత కస్టడీ 23వరకు పొడిగింపు


ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తాను నిందితురాలిని కాదని, బాధితురాలిని మాత్రమేనని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. లిక్కర్ కేసుకు తనకు ఎటువంటి సంబంధం లేదని, అయినా నాలుగుసార్లు విచారణకు హాజరయ్యానని ఆమె న్యాయమూర్తికి తెలిపారు.

దర్యాప్తు సంస్థలు చెప్తున్నట్టు తనకు ఆర్థికంగా ఎలాంటి లబ్ధి చేకూరలేదని ఆమె స్పష్టంచేశారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో భాగంగా మంగళవారం కోర్టుకు హాజరైన కవిత, న్యాయమూర్తిని ఉద్దేశించి మాట్లాడేందుకు రాసుకున్న అంశాలను తన అడ్వకేట్ మోహిత్‌రావు ద్వారా బహిరంగ లేఖ రూపంలో విడుదల చేశారు. ఆ లేఖలోని అంశాలు యథాతథంగా..

-వేదిక పేజీలో...

## ప్రతి చరాస్తిని అభ్యర్థి వెల్లడించనక్కర్లేదు!

- తన అభ్యర్థిత్వంపై ప్రభావం చూపితే తప్ప!
- ఓటరుకు అన్నీ తెలుసుకునే హక్కేమీ లేదు
- అరుణాచల్ ఎమ్మెల్యే కేసులో సుప్రీం తీర్పు › 11



## బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి




### పలువురికి తీవ్రగాయాలు
### ఖమ్మం జిల్లా పండితాపురంలో ఉద్రిక్తత

కారేపల్లి (కామేపల్లి) ఏప్రిల్ 9: ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురంలో మంగళవారం రాత్రి ఉద్రిక్తత చోటుచేసుకున్నది. జిల్లాకు చెందిన ఓ మంత్రి అనుచరులుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ కొమ్మినేపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు చల్లా హరి కుటుంబం, పలువురు కార్యకర్తల ఇండ్లపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. పండితాపురంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఎడ్లబండిపై ప్రభల › 2వ పేజీలో

## తెలంగాణలో రాహుల్ ట్యాక్స్!

- బిల్డర్లు, కాంట్రాక్టర్ల నుంచి వసూళ్లు
- ఎన్నికల ఖర్చుల కోసం అప్పగింత
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణ



హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల నుంచి రాహుల్‌గాంధీ (ఆర్‌జీ) ట్యాక్స్ వసూలు చేస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిల్డర్ల నుంచి కాంట్రాక్టర్ల వరకు ఎవరినీ వదలడం లేదని, రూ. వందలకోట్లు వసూలు చేసి ఎన్నికల ఖర్చుల కోసం రాహుల్‌గాంధీకి పంపిస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణ ప్రజలను కూడా గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. డిసెంబర్ 9న రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్న రేవంత్‌రెడ్డి హామీకి ఇప్పటికీ దిక్కులేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు, రైతుకూలీలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. తుక్కుగూడ సభలో › 10వ పేజీలో

అటకెక్కిన 'ధరణి'
## ప్రక్షాళన!




- రెవెన్యూ సదస్సులంటూ హడావుడి
- ఆ తర్వాత కోడ్ అంటూ 3 నెలల బ్రేక్
- ఒక్క సమస్యకూ దక్కని పరిష్కారం

ధరణి పోర్టల్‌ను ప్రక్షాళన చేస్తామని, భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన కాంగ్రెస్ నాలుగు నెలలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదు. ధరణి కమిటీ ఏర్పాటు, రెవెన్యూ సదస్సుల పేరుతో హడావుడి తప్ప సమస్యలు పరిష్కారం కాలేదన్నది రైతుల మాట. ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం వచ్చిందంటూ మరో 3నెలలు పరిష్కారాన్ని వాయిదా వేసింది. మరోవైపు పెండింగ్ అప్లికేషన్ల పరిష్కారానికి కోడ్ అడ్డంకి కాదని నిపుణులు చెప్తున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): రెవెన్యూశాఖలో దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం అనేది నిత్య ప్రక్రియ. ధరణి దాదాపు మూడేండ్లుగా కొనసాగుతూనే ఉన్నది కాబట్టి ఆపాల్సిన అవసరం లేదని అంటున్నారు. ధరణి కమిటీలోని కొందరు సభ్యులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేసినా ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగానే దరఖాస్తుల పరిష్కారాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్టు తెలిసింది. ధరణి పోర్టల్‌పై అధ్యయనానికి, పునర్నిర్మాణానికి ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో › 3వ పేజీలో